క్లుప్తంగా

ఉత్సవాలకు ఆహ్వానం



ఎమ్మెల్సీ నర్తు రామారావును ఆహ్వానిస్తున్న దృశ్యం

కవిటి: ఉద్దానం ప్రజల ఆరాధ్య దైవం, కవిటిలో వెలసిన చింతామణి అమ్మవారి సన్నిధిలో ఈనెల 14వ తేదీన నిర్వహించనున్న మేష సంక్రమణం మహోత్సవానికి ఎమ్మెల్సీ నర్తు రామారావుకు ఆహ్వానం పలికారు. మండలంలో కొత్తపుట్టుగలోని ఆయన నివాసంలో ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు ఆయనను శుక్రవారం కలిశారు. కార్యక్రమంలో మండల కో–ఆప్షన్ సభ్యుడు పి.చంద్రశేఖర్, సీనియర్ వైఎస్సార్‌సీపీ నాయకుడు జన్ని లోకనాథం తదితరులు పాల్గొన్నారు.

ఆస్పత్రికి వెళ్లి పింఛన్ అందజేత



పింఛన్ అందజేస్తున్న వలంటీర్ మనోసీ కుమారి

ఇచ్ఛాపురం రూరల్: మండలంలోని బిర్లంగి గ్రామానికి చెందిన శీరపు శ్యామల అనే మహిళ అనారోగ్యంతో కొన్ని రోజులుగా విశాఖపట్నంలోని కేజీహెచ్‌లో చికిత్స పొందుతోంది. దీంతో ఆమెకు మంజూరైన పింఛన్ డబ్బులను వలంటీర్ మనోసి కుమారీ భడిత్యా శుక్రవారం ఆస్పత్రికి వెళ్లి అందజేశారు. దీంతో గ్రామస్తులు, కుటుంబ సభ్యులు వలంటీర్‌ను అభినందించారు.

ఆర్థిక సాయం అందజేత



ఆర్థిక సాయం అందజేస్తున్న దృశ్యం

కాశీబుగ్గ: మందస మండలం నల్ల బొడ్డులూరు గ్రామానికి చెందిన సోపింటి రాజేష్ ఇటీవల మృతి చెందాడు. దీంతో ఆ కుటుంబానికి విశ్వ బ్రాహ్మణ సంక్షేమ సంఘం సభ్యులు రూ.20 వేల ఆర్థిక సాయాన్ని శుక్రవారం అందజేశారు. ఆ కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటామని భరోసానిచ్చారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బూరగాపు లక్ష్మణరావు ఆచారి, సంఘ ఉపాధ్యక్షుడు వామరవెల్లి రామమూర్తి ఆచారి, సహాయ కార్యదర్శి ఇసాకోటి అప్పలస్వామి, దేవరకొండ తిరుపతిరావు, దేవరకొండ ఈశ్వరరావు, హేమంతరావు, కోదండరావు, సీహెచ్ రాజు తదితరులు పాల్గొన్నారు.

జగనన్నే మా భవిష్యత్ కిట్లు పంపిణీ



కిట్లు అందజేస్తున్న దృశ్యం

మందస: మండలంలోని 29 సచివాలయాల కన్వీనర్లు, గృహ సారథులకు జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమం కిట్లను శుక్రవారం అందజేశారు. గృహ సారథుల మండల కన్వీనర్ చింతాడ గణపతి ఆధ్వర్యంలో వీటిని అందించారు. కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు. కార్యక్రమంలో డాక్టర్ వైఎస్సార్ ఉద్యానవన యూనివర్సిటీ పాలక మండలి సభ్యుడు బత్తిని లక్ష్మణ్, క్లస్టర్ ఇన్‌చార్జిలు దల్లి జానకిరావు, దున్న హరికృష్ణ, జుత్తు శంకరరావు తదితరులు పాల్గొన్నారు.

'వివరాలు అందజేయండి'

టెక్కలి: స్థానిక జిల్లా ఆస్పత్రిలో విధుల్లో చేరి సెలవుల్లో ఉన్నవారి వివరాలు ఇవ్వాలని ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ కోరారు. ఆస్పత్రిని శుక్రవారం ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆస్పత్రిలో వైద్య సేవలపై ఆరా తీశారు. కొంత మంది వైద్య సిబ్బంది లేకపోవడంపై సూపరింటెండెంట్ సూర్యారావును అడిగి తెలుసుకున్నారు. రోగులకు మెరుగైన వైద్యం అందజేయాలని సూచించారు. ఆయనతో పాటు సీనియర్ నాయకుడు చింతాడ గణపతి, పీఏసీఎస్ చైర్మన్ పి.జనకమోహన్, వర్తక సంఘం అధ్యక్షుడు వి.గోవిందరాజు, ఎన్.సాబతో తదితరులు పాల్గొన్నారు.

అంబేడ్కర్ ఆశయ సాధనకు కృషి

కవిటి: ప్రతి ఒక్కరూ అంబేడ్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలని వక్తలు పిలుపునిచ్చారు. మండలంలోని ఖాజూరులో అంబేడ్కర్ విగ్రహం ప్రారంభించి శుక్రవారానికి ఏడాది పూర్తైన సందర్భంగా విగ్రహానికి నివాళులర్పించారు. ప్రతి ఇంటిలో అంబేడ్కర్ చిత్రపటాన్ని ఏర్పాటు చేయాలనే ఉద్దేశంతో చిత్రపటాలు, విద్యార్థులకు విద్యా సామగ్రి పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎస్.మోహనరావు, డి.వెంకటరావు, రామకృష్ణ, సురేష్, విజయభాస్కర్, మనోజ్, రాజు తదితరులు పాల్గొన్నారు.



సోంపేట: బెంకిలిలో లబ్ధిదారులతో మాట్లాడుతున్న ఎంపీపీ నిమ్మన దాస్ తదితరులు



ఇచ్ఛాపురం: ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్సీ నర్తు రామారావు, పిరియా సాయిరాజ్ తదితరులు



నందిగాం: కవిటి అగ్రహారంలో కరపత్రాలు పంపిణీ చేస్తున్న దృశ్యం

వైఎస్సార్‌సీపీ హయాంలో
ప్రజల వద్దకే పాలన



కాశీబుగ్గ: శ్రీనివాసనగర్‌లో ఒక కుటుంబ సభ్యులతో మాట్లాడుతున్న మంత్రి సీదిరి అప్పలరాజు



టెక్కలి: ఎన్టీఆర్ కాలనీలో సంక్షేమాన్ని వివరిస్తున్న ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ తదితరులు

- మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు
- ప్రారంభమైన 'జగనన్నే మా భవిష్యత్'

కాశీబుగ్గ: వైఎస్సార్‌సీపీ హయాంలో ప్రజల వద్దకే ప్రభుత్వ పాలన వచ్చిందని మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు అన్నారు. పలాస–కాశీబుగ్గ మున్సిపాలిటీ 15వ వార్డులో కౌన్సిలర్ బళ్ల రేవతి అధ్యక్షతన 'జగనన్నే మా భవిష్యత్' కార్యక్రమాన్ని శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కార్యక్రమం ద్వారా రాష్ట్రంలోని ఒక కోటి అరవై లక్షల కుటుంబాలను నేరుగా ఎమ్మెల్యేలు కలవనున్నారని తెలియజేశారు. నియోజకవర్గంలో ప్రజా సమస్యలను పూర్తిస్థాయిలో తెలుసుకొని, అక్కడికక్కడే పరిష్కారం చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. సంక్షేమ పాలన అందించేందుకు ప్రజలంతా వైఎస్సార్‌సీపీకి మద్దతుగా నిలవాలని కోరారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్లు బోర కృష్ణారావు, మీసాల సురేష్‌బాబు, నాయకులు బళ్ల రేవతి, నాయకులు హనుమంతు వెంకటరావుదొర, పానిల శ్రీనివాసరావు, కోత పూర్ణచంద్రరావు, బడగల బళ్లయ్య, అందాల శేషగిరి, రాపాక శేషగిరి, డబ్బీరు భవానీశంకర్, బెల్లాల శ్రీనివాస్, సనపల సింహాచలం తదితరులు పాల్గొన్నారు.

టెక్కలి: అర్హత కలిగిన ప్రతీ కుటుంబానికి సంక్షేమ పథకాలు అందజేస్తుండడంతో ప్రజలంతా మా భవిష్యత్ జగన్ అంటున్నారని ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ అన్నారు. మండల కేంద్రంలో జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు చింతాడ మంజు, టెక్కలి, సంతబొమ్మాళి జెడ్పీటీసీలు దువ్వాడ వాణి, పాల వసంత్‌రెడ్డి, ఎంపీపీ ఎ.సరోజనమ్మ, సర్పంచ్ జి.సుజాత, పీఏసీఎస్ చైర్మన్‌లు పి.జనకమోహన్‌రావు, బి.మురళి, కె.గోవింద్ తదితరులు పాల్గొన్నారు.

ఇచ్ఛాపురం: ప్రజా సంక్షేమమే వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ ధ్యేయమని ఆ పార్టీ ఇచ్ఛాపురం నియోజకవర్గ సమన్వయకర్త పిరియా సాయిరాజ్ అన్నారు. పట్టణంలో జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. దీనిలో భాగంగా ముందుగా గ్రామ దేవత స్వేచ్ఛావతి అమ్మవారి ఆలయంలో ఎమ్మెల్సీ నర్తు రామారావుతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో జేసీఎస్ కన్వీనర్ సాలిన ఢిల్లి, సీడాప్ చైర్మన్ సాడి శ్యామ్‌ప్రసాద్‌రెడ్డి, రెడ్డిక కార్పొరేషన్ చైర్మన్ దుక్క లోకేశ్వరరావు, మున్సిపల్ చైర్‌పర్సన్ పిలక రాజలక్ష్మి, ఎంపీపీలు బోర పుష్ప, పైల దేవదాస్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్లు ఉలాల భారతిదివ్య, లాబాల స్వర్ణమణి, ప్రచార విభాగం జిల్లా అధ్యక్షుడు తాడి ఆదిరెడ్డి, పిలక సంతు, కడియా ప్రకాష్, చాట్ల తులసీదాస్, కాళ్ల దేవరాజు తదితరులు పాల్గొన్నారు.

సోంపేట: రాష్ట్రంలో సంక్షేమ పాలనకు వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం మరోసారి రావాల్సిన అవసరం ఉందని ఎంపీపీ డాక్టర్ నిమ్మన దాస్ అన్నారు. మండలంలోని జింకిభద్ర, బెంకిలి సచివాలయాల పరిధిలో జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. అలాగే పలాసపురం పంచాయతీలో జెడ్పీటీసీ తడక యశోద, సర్పంచ్ తడక జోగారావు, సోంపేటలో సర్పంచ్ నగిరి ప్రభావతి, బేసిరామచంద్రాపురంలో జేసీఎస్ మండల కన్వీనర్ బుద్దాన శ్రీకృష్ణలు కార్యక్రమాన్ని ప్రారంభించారు.

కవిటి: మండలంలోని జగతిలో జేసీఎస్ మండల కన్వీనర్ జె.యుగంధర్ ఆధ్వర్యంలో జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ పూడి నేతాజీ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటికీ వెళ్లి ప్రభుత్వం చేస్తున్న మేలును వివరించారు. అలాగే శిలగాం, కపాసుకుద్దిలో సైతం కార్యక్రమం నిర్వహించారు.

నందిగాం: పేదల తలరాతలు మారుస్తున్న జగనన్నతోనే రాష్ట్ర భవిష్యత్ ముడిపడి ఉందని రాష్ట్ర కళింగ కార్పొరేషన్ చైర్మన్ పేరాడ తిలక్ అన్నారు. మండలంలోని కవిటి అగ్రహారంలో సర్పంచ్ బొమ్మాళి వరలక్ష్మి, గున్నయ్య ఆధ్వర్యంలో ఎంపీపీ నడుపూరు శ్రీరామమూర్తితో కలసి జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో మర్లపాడు సర్పంచ్ దటి తనూజ, కురమాన బాలకృష్ణారావు, సర్లాన బైరాగి, వైస్ ఎంపీపీ సువ్వారి వసంత్‌కుమార్, నాయకులు ఆర్.కూర్మారావు, చిన్ని జోగారావు, తమిరె రాజు, లవునిపల్లి ధనరాజ్, రోణంకరి ధర్మారావు, కణితి రామచంద్రుడు తదితరులు పాల్గొన్నారు.

కంచిలి: వైఎస్సార్‌సీపీతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని ఎంపీపీ పైల దేవదాస్‌రెడ్డి అన్నారు. మండలంలోని కొక్కిలిపుట్టుగ, తలతంపర–1 సచివాలయాల పరిధిలో జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో తలతంపర సర్పంచ్ డాక్టర్ జగబంధు దొళాయి, నేతలు గొంగాసాహు, ఎంపీటీసీ సభ్యుడు బృందావన్‌సాహు, మండల జేసీఎస్ ఇన్‌చార్జి కొణపల సురేష్, మండల వ్యవసాయ సలహా మండలి అధ్యక్షుడు లడ్డుకేశవపాత్రో తదితరులు పాల్గొన్నారు.

ఇచ్ఛాపురం రూరల్: మండలంలోని బూర్జపాడు పంచాయతీలో జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో రెడ్డిక కార్పొరేషన్ చైర్మన్ దుక్క లోకేశ్వరరావురెడ్డి, వైస్ ఎంపీపీ దున్న గురుమూర్తి, సర్పంచ్ బుడ్డ ముఖలింగం, జేసీఎస్ కన్వీనర్ ఆశి పురుషోత్తమరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కోటబొమ్మాళి: మండలంలోని 27 సచివాలయాల పరిధిలో జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమం నిర్వహించారు. జెడ్పీటీసీ దుబ్బ వెంకటరమణారావు ఆధ్వర్యంలో కొత్తపల్లిలో, సర్పంచ్‌లు పిట్ట భారతి, బమ్మిడి గణపతి, బొడ్డు వెంకటరమణ, మెట్టు వాసు తదితరులు సరియాపల్లి, పట్టుపురం, నారాయణవలస, కిష్టుపురం, నీలంపేట తదితర గ్రామాల్లో కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ ఎస్.హేమసుందర రాజు, అన్నెపు రామారావు, పేడాడ వెంకటరావు, దుబ్బ సింహాచలం, ఎస్.రామం, ఎస్.వినోద్, తర్ర రమణ తదితరులు పాల్గొన్నారు.



కవిటి: జగతిలో లబ్ధిదారులతో మాట్లాడుతున్న యుగంధర్ తదితరులు



కంచిలి: తలతంపరలో ప్రజలను కలుస్తున్న ఎంపీపీ దేవదాస్‌రెడ్డి తదితరులు



ఇచ్ఛాపురం రూరల్: బూర్జపాడులో కరపత్రాలు ప్రదర్శిస్తున్న దృశ్యం



కోటబొమ్మాళి: కొత్తపల్లిలో జగనన్నే మా భవిష్యత్ నిర్వహిస్తున్న దృశ్యం

ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలు

- ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్
- పలు గ్రామాల్లో గడప గడపకూ మన ప్రభుత్వం



కొండతెంబూరులో లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు వివరిస్తున్న ఎమ్మెల్సీ దువ్వాడ

నందిగాం: వైఎస్సార్‌సీపీ హయాంలో అర్హులైన ప్రతి ఇంటికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు చేరుతున్నాయని ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ అన్నారు. మండలంలోని దేవుపురం పంచాయతీ కొండతెంబూరు, పాలవలసపేట, ఉద్దండ భర్తుపురం గ్రామాల్లో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఆయా గ్రామాల్లో ప్రతి ఇంటికీ వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించారు. స్థానికుల సమస్యలను తెలుసుకొని, పరిష్కారానికి చర్యలు తీసుకున్నారు. కార్యక్రమంలో టెక్కలి జెడ్పీటీసీ దువ్వాడ వాణి, నాయకులు యర్ర చక్రవర్తి, జడ్యాడ జయరాం, పోలాకి మోహనరావు, కవిటి వీరన్న, కణితి నారాయణమూర్తి, కణితి కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

ఉచిత మెగా వైద్య శిబిరం



వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న దృశ్యం

మందస: మండలంలోని అంబుగాం పంచాయతీ పెద్దలింబుగాంలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని శుక్రవారం నిర్వహించారు. శ్రీపవనపుత్ర సేవా సంస్థ ఆధ్వర్యంలో మెడికవర్ ఆస్పత్రి(శ్రీకాకుళం) సౌజన్యంతో నిర్వహించిన శిబిరాన్ని విశ్రాంత హెచ్‌ఎం యెరుకోల సోమేశ్వరరావు ప్రారంభించారు. ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా పేదలకు ఉచితంగా కిడ్నీ నిర్ధారణ, బీపీ, షుగర్, ఈసీజీ వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో శ్రీపవనపుత్ర సేవా సంస్థ వ్యవస్థాపకుడు మజ్జి భాస్కరరావు, హనుమంతు జనార్ధన, దాసరి సూర్యనారాయణ, మద్దిల బాలకృష్ణ, బదకల తివ్వయ్య, చిరంజీవి, మండల లచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

టెక్కలి రూరల్: స్థానిక ఎన్టీఆర్ కాలనీలో బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సిగిలిపెల్లి సాయిబాబా ఆధ్వర్యంలో జెమ్స్ ఆస్పత్రి సౌజన్యంతో ఉచిత వైద్య శిబిరం శుక్రవారం నిర్వహించారు. కార్యక్రమంలో యువమోర్చ రాష్ట్ర కార్యదర్శి పూడి బాలాదిత్య, బీజేవైఎం సీనియర్ నాయకుడు నరేంద్ర చక్రవర్తి, వంశీ, రాంజీ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుడికి సన్మానం



ఉపాధ్యాయుడు శ్రీనివాసరావును సన్మానిస్తున్న దృశ్యం

సంతబొమ్మాళి: మండలంలోని నర్సాపురం పాఠశాలలో పనిచేసి పదోన్నతిపై బదిలీ వెళ్లిన ఉపాధ్యాయుడు మణిపాత్రుని శ్రీనివాసరావును పాఠశాలలో సర్పంచ్ దుక్క భూషణరెడ్డి ఆధ్వర్యంలో గ్రామస్తులు శుక్రవారం సన్మానించారు. పాఠశాల అభివృద్ధికి శ్రీనివాస్‌రావు విశేషంగా కృషి చేశారని కొనియాడారు. ఆయనతో పాటు ఉపాధ్యాయులు నూకరాజు, రామకృష్ణ, మురళి, విజయభాస్కరమ్మలను సన్మానించారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం ఆనందరావు, విద్యా కమిటీ చైర్మన్ ధర్మారావు తదితరులు పాల్గొన్నారు.

దుబాయ్‌లో వలస కూలీ మృతి



సీతారాం (ఫైల్)

కంచిలి: మండలంలోని సామంత రామచంద్రాపురం గ్రామానికి చెందిన పాలిన సీతారాం(39) దుబాయ్‌లో గుండెపోటుతో మృతి చెందాడు. ఈ విషయంపై మృతుని కుటుంబ సభ్యులకు కంపెనీ నుంచి శుక్రవారం సమాచారం అందింది. మృతుడు సీతారాం ఏడాదిన్నర క్రితమే దుబాయ్‌లో ట్రిగ్గర్‌గా పనిచేసేందుకు వెళ్లాడు. గురువారం రాత్రి ఎప్పటిలాగే తన పని ముగించుకొని, భోజనం చేసి పడుకున్నాడు. ఉదయం నిద్రలేవకపోవడంతో చనిపోయినట్లు సహచరులు గుర్తించారు. మృతునికి భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. సీతారాం మృతిపై వైస్ ఎంపీపీ పాలిన కామాక్షి, పార్టీ నేత పాలిన చిరంజీవి తదితరులు సంతాపం తెలిపారు.

జగనన్నే మా భవిష్యత్ నేడు

వజ్రపుకొత్తూరు: మండలంలోని కంబాలరాయుడుపేట గ్రామంలో జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమాన్ని శనివారం ఉదయం 9 గంటలకు నిర్వహించనున్నట్లు వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు పుక్కళ్ల గురయ్యనాయుడు శుక్రవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. కార్యక్రమంలో మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు పాల్గొనున్నట్లు వెల్లడించారు. పార్టీ శ్రేణులు, క్లస్టర్ ఇన్‌చార్జ్‌లు, బూత్ కన్వీనర్లు, నాయకులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

ఆస్తిపన్ను చెల్లింపుపై రాయితీ

కాశీబుగ్గ: పలాస–కాశీబుగ్గ మున్సిపాలిటీ పరిధిలో ఆస్తిపన్ను చెల్లింపుపై ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. కొత్త ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఆస్తి పన్ను, ఖాళీ స్థలాలపై పన్ను, తాగునీటి ఛార్జీలను ఈ నెలాఖరులోగా చెల్లిస్తే 5 శాతం రాయితీ వర్తిస్తుందని మున్సిపల్ కార్యాలయం నుంచి శుక్రవారం ప్రకటన విడుదల చేశారు. మొత్తం వార్షిక పన్ను ఒకేసారి చెల్లించే వారికే ఈ రాయితీ వర్తిస్తుందని స్పష్టం చేశారు.

వాహనాల వేలంపాట నేడు

టెక్కలి రూరల్: వివిధ ఎక్సైజ్ కేసుల్లో పట్టుబడిన వాహనాలకు శనివారం వేలంపాట నిర్వహించనున్నట్లు టెక్కలి ఎస్‌ఐ రామకృష్ణ శుక్రవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. టెక్కలి స్టేషన్ పరిధిలో గతంలో సీజ్ చేసిన టాటా మ్యాజిక్ వ్యాన్ 1, ఒక కార్, ద్విచక్ర వాహనాలకు వేలం వేయనున్నట్లు పేర్కొన్నారు. ఆసక్తి ఉన్నవారు ఉదయం 10 గంటలకు పోలీసుస్టేషన్ ఆవరణలో జరిగే వేలంపాటలో పాల్గొనాలని సూచించారు.

మహిళా పక్షపాతి సీఎం జగన్



డ్వాక్రా మహిళలకు చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్

- ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్

నందిగాం: మహిళా సంక్షేమానికి అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తూ, సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి మహిళా పక్షపాతిగా నిలుస్తున్నారని ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ అన్నారు. మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాల ఆవరణలో వైకేపీ ఏరియా కో–ఆర్డినేటర్ ఎస్.శ్రీరాములు అధ్యక్షతన వైఎస్సార్ ఆసరా సంబరాలు శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అధికారంలోకి వచ్చిన మొదటి రోజు నుంచి సీఎం జగన్ మహిళా సాధికారతకు పెద్దపీట వేస్తున్నారని తెలియజేశారు. సచివాలయ, వలంటీర్ వ్యవస్థతో అర్హులైన ప్రతి ఇంటికీ నిష్పక్షపాతంగా సంక్షేమ పథకాలు అందుతున్నాయని పేర్కొన్నారు. రానున్న ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వానికి అండగా నిలవాలని కోరారు. అనంతరం సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించారు. కార్యక్రమంలో డీఆర్‌డీఏ పీడీ విద్యాసాగర్, ఎంపీడీవో హెచ్‌వీ రమణమూర్తి, వెలుగు ఇన్‌చార్జి ఏపీఎం నీలవేణి, నాయకులు జడ్యాడ జయరాం, యర్ర చక్రవర్తి, తమిరె దేవేంద్ర, పిన్నింటి జయరాం, మడపాల తిరుపతిరావు, కణితి నారాయణమూర్తి, పోలాకి మోహనరావు తదితరులు పాల్గొన్నారు.

దామోదరపురంలో జిల్లాస్థాయి చెస్ పోటీలు రేపు

టెక్కలి: చెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం టెక్కలి మండలం దామోదరపురం గ్రామంలో జిల్లా స్థాయి చెస్ పోటీలు నిర్వహిస్తున్నట్లు అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి సనపల భీమారావు శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు.

ఇందులో విజేతలుగా గెలిచిన వారికి మే 26న తిరుపతిలో జరగనున్న రాష్ట్ర స్థాయి చెస్ పోటీలకు అర్హత సాధిస్తారని ఆయన వెల్లడించారు. డబ్ల్యూ.డబ్ల్యూ.డబ్ల్యూ.ఏపీచెస్.ఓఆర్‌జీ వెబ్ సైట్‌లో రూ.300 చెల్లించి వివరాలు నమోదు చేసుకోవాలన్నారు. మరిన్ని వివరాలకు 9912559735 ఫోన్ నంబర్‌కు సంప్రదించాలని కోరారు.

భక్తిశ్రద్ధలతో గుడ్‌ఫ్రైడే



గుడ్ ఫ్రైడే పర్వదినాన్ని క్రైస్తవులు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. దీనిలో భాగంగా చర్చిల్లో క్రీస్తు సందేశాలను వినిపించారు. ఏసు ప్రభువును స్తుతిస్తూ భక్తిగీతాలు ఆలపించారు. శిలువ మోస్తూ క్రీస్తు వేషధారణలతో ర్యాలీలు నిర్వహించారు. కార్యక్రమాల్లో అధిక సంఖ్యలో క్రైస్తవులు పాల్గొన్నారు.

\- సాక్షి నెట్‌వర్క్



టెక్కలి: ర్యాలీ నిర్వహిస్తున్న క్రైస్తవులు



సోంపేట: బారువ చర్చిలో గుడ్ ఫ్రైడే వేడుకలు



కాశీబుగ్గ: క్రీస్తు సూత్రాలను బోధిస్తున్న బిషప్ కుమార్ పాస్టర్